## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు..

### గ్యాస్ సిలిండర్ల సరఫరాపై అపోహలు వద్దు కలెక్టర్ అభిలాష అభినవ్..






**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :**నిర్మల్ జిల్లా యంత్రాంగం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పదవ తరగతి పరీక్షలను అత్యంత పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభివన్ స్పష్టం చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేసిన అమె,అనంతరం రెవెన్యూ,పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లాలో నిత్యావరసరాల సరఫరా,ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ల లభ్యతపై కీలక ఆదేశాలు జారీ చేశారు.పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల పరిశీలన శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో,పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.పరీక్ష గదుల్లోకి వెళ్లి విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును గమనించారు.వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గదుల్లో తగినంత వెలుతురు,ఫ్యాన్లు,చల్లని తాగునీటి వసతి కల్పించాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు.ఇన్విజిలేటర్లు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని,ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు.పరీక్షల నిర్వహణ తీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ,విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు.

గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించవద్దు పరీక్షలు తనిఖీ అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఎస్పీ జానకి షర్మిలతో కలిసి తహసీల్దార్లతో జూమ్ కాల్ ద్వారా సమావేశమయ్యారు.జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందంటూ వస్తున్న పుకార్లపై ఆమె సీరియస్ అయ్యారు.జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని,వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.కొందరు స్వార్థపరులు కృత్రిమ కొరత సృష్టించి గృహ అవసరాల సిలిండర్లను పక్కదారి పట్టించే అవకాశం ఉందని,అటువంటి వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని పేర్కొన్నారు.రెవెన్యూ పెండింగ్ దరఖాస్తులపై గడువు పాలనను ప్రజలకు చేరువ చేసే క్రమంలో భాగంగా ''ప్రజాపాలనప్రగతి ప్రణాళిక''కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యంగా భూ సంబంధిత సమస్య ల పరిష్కారానికి ఉద్దేశించిన భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని త హసీల్దార్లకు గడుపు విధించారు.పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.మండల స్థాయి అధికారులు ప్రతి రోజు కార్యాలయాల్లో ఉంటూ ప్రజల అర్జీలను స్వీకరించి,క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ)భోజన్న,వివిధ మండలాల తహసీల్దార్లు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ఈ చర్యల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వసతులన్నీ కల్పించేలా.. పనులు పక్కాగా జరిపించాలి



వివరాలు మెయిన్‌లో...

## పేదల వైద్యానికి ప్రజా ప్రభుత్వం కృషి



వివరాలు మెయిన్‌లో...

## రంజాన్ ఏర్పాట్లకు మున్సిపల్ అధిక నిధులు మంజూరు

ప్రజాపక్షం/మెట్‌పల్లి : రాబోయే రంజాన్ పండుగకు మెట్‌పల్లి ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించడానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి , మున్సిపల్ కౌన్సిలర్లు స్థలానికి వెళ్లి పరిశీలించారు. చైర్మన్, ఈసారి పండుగ ఏర్పాట్ల కోసం గత సంవత్సరం కంటే ఎక్కువ నిధులు మంజూరు చేయబడినట్లు తెలిపారు.తదుపరి కార్యక్రమంలో మైనార్టీ నేతలు నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, చైర్మన్ మైలారపు లింబాద్రి. పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాజా అజీమ్ మాసుల ప్రవీణ్, రెబ్బాస్ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ రయీస్,లతీఫ్, ఇంతియాజ్, సమ్ము, ఫసి, మహ్మద్ అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పివి టీకాలను వేయించాలి

ప్రజాపక్షం/రాయికల్ :సెర్వికల్ క్యాన్సర్ రాకుండా నివారణకు ముందస్తుగా 13 ఏళ్ల బాలికలకు హెచ్ పీవీ టీకాలను తప్పనిసరిగా వేయించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు.రాయికల్ సామాజిక ఆరోగ్య కేంద్రం లో శనివారం ఆయన టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కోరుట్ల, మెట్ పల్లి,రాయికల్ ,ధర్మపురి, జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో వేస్తారని 13 ఏళ్ల వయసున్న ప్రతి బాలిక టీకాలు వేయించుకొని సర్వికల్ క్యాన్సర్ ముందస్తు నివారణకు ఈ హెచ్ పి వి టీకాలు ఎంత ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## మాజీమంత్రి జీవన్ రెడ్డి పరామర్శ

ప్రజాపక్షం/మల్లాపూర్:ముత్యంపేట గ్రామానికి చెందిన రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డిని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల సత్యం రెడ్డి ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న సత్యం రెడ్డిని స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు సారంగాపూర్ విద్యార్థులు 23 మంది, కేజీబివి విద్యార్థులు 47, రంగపేట 34, రేచపల్లి 38, కోనాపూర్ 62, మొత్తం 204 మంది విద్యార్థులు నమోదు కాగా మొదటి రోజు నిర్వహించిన పరీక్షలకు 100% హాజరు అయినారని మండల విద్యాశాఖ అధికారి బి. కిషోర్ తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారని, పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సజావుగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

# విద్యార్థుల ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయాలి

జిల్లా పెల్లి దిలీప్ కుమార్



ప్రజా పక్షం/ ఇబ్రహీంపట్నం: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థుల 1వ తరగతి ప్రవేశాల నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి జిల్లాపెల్లి దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు దిలీప్ జగిత్యాల జిల్లా సోషల్ వెల్ఫేర్ శాఖ డి డి కె. రాజ్ కుమార్ ను శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నో ఏళ్లుగా ఈ పథకం ద్వారా పేద విద్యార్థులు ప్రతిష్టాత్మక పాఠశాలలో నాణ్యమైన విద్య పొందుతున్నారని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ ఇంకా విడుదల కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నిరుపేద లక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలి



లక్ష్మీ మృతికికారకులపై కఠినచర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండల కేంద్రంలో వేధింపుల కారణంగా మృతిచెందిన కేతిరి లక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కుటుంబ సభ్యులతోపాటు ఎరుకల కులస్తులు ఆధ్వర్యంలో కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణంలో శనివారం ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే,మండల కేంద్రంలో లక్ష్మి , సారయ్యలు గత 40 ఏళ్లుగా నివాసముంటున్న ఇంటి స్థలంలో రామాలయం నిర్మించేందుకు ఇదే గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, కుమార్, రాజయ్య, సతీష్ లు ఒత్తిడి చేశారు.అయితే లక్ష్మి అక్కడి నుంచి వెళ్లేది లేదని స్పష్టం చేస్తూ వస్తోంది. ఈ క్రమంలో ఈనెల 2వ తేదీన మరోసారి వీరంతా భూమి కోసం వెళ్లగా,వేధింపులను తట్టుకోలేక లక్ష్మి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. భర్త సారయ్య ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే చికిత్స పొందుతూ లక్ష్మి శుక్రవారం మృతిచెందడంతో కుటుంబ సభ్యులతోపాటు కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం గ్రామంలో ధర్నాకు దిగి ఆందోళన బాట పట్టిన వారంతా లక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వేధింపులకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వ పరంగా ఎక్స్ గ్రేషియా అందేలా చూడాలని కోరారు. కాగా, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ బాధితులకు మద్దతుగా నిలిచి లక్ష్మి మృతికి కారకులను శిక్షించి ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి మాజీ మంత్రి పరామర్శ



ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మెట్పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కంతి మోహన్ రెడ్డి తాత ఇటీవలే కొద్ది రోజుల క్రితం మరణించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మాజీ మంత్రి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, చల్ గల్ సర్పంచ్ జున్ను రాజేందర్, భూపతిపూర్ సర్పంచ్ మహేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి గంగారెడ్డి, రాజు, మాజీ ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ అబ్బడి రాజారెడ్డి, ఐలాపురం భూమా రెడ్డి, కాట దశరత్ రెడ్డి,చింతకుంట శంకర్,ఏశాల గంగాధర్, చెట్పల్లి నరేందర్, కనక మహేష్, మగ్గిడి నవీన్, మేడి నాగేష్, సలీం, గజ్జ రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి .మొదటి రోజు నిర్వహించిన తెలుగు పరీక్షకు మండలంలోని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు వందకు వంద శాతం హాజరయ్యారు .ఒక విద్యార్థి కూడా గైర్హాజరు కాలేదని మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ )చెరుకు రాజన్న తెలిపారు .మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 230 మంది విద్యార్థులు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 173 మంది విద్యార్థులు మొత్తం విద్యార్థులు 403 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు .మొత్తంగా పరీక్ష కేంద్రాల్లో నమోదు చేసిన విద్యార్థులంతా హాజరై పరీక్ష రాయడం సంతోషకరమని ఎంఈఓ తెలిపారు . పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు . పరీక్ష ప్రారంభానికి ముందు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి అనంతరం కేంద్రాల్లోకి అనుమతించారు .ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు .అధికారుల పర్యవేక్షణలో ,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడంతో తొలిరోజు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి .అధికారులు పరీక్షల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు.

## రంజాన్ పండుగకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థన నిర్వహించే ఈద్గాను శనివారం చైర్ పర్సన్ పరిశీలించారు. అభివృద్ధి పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేసి మాట్లాడారు. రంజాన్ రోజున ముస్లింలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన జీనత్ పర్వీన్ మున్నా, కౌన్సిలర్లు పంబాల సుజాత రాము, కమాలోద్దీన్, ఆయూబ్ ఖాన్, అన్సారీ, ఏఈఈ లక్ష్మి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ లత తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు రాజ్యాంగ పీఠిక అందజేత

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మున్సిపల్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన కట్కం రవీందర్ ని మున్సిపల్ కార్యాలయంలో సంవిధాన్ మిత్ర ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు శ్రీపతి పవన్ మరియు శ్రీపతి లక్ష్మీ నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠిక ప్రతిని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన భారత రాజ్యాంగ పీఠికలోని సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి మూలాలను స్థానిక పాలనలో ఆచరణలో పెట్టాలని కోరారు. ప్రతి వర్గానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందేలా మున్సిపల్ పాలన సాగించాలని సూచించారు.పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల విస్తరణ, యువత మరియు మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ పీఠికలోని ఆశయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని కూడా కోరారు.మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పారదర్శకంగా పని చేస్తూ ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇస్తానని, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## పంచాయతీ సిబ్బందికి సానిటరీ కిట్ల పంపిణీ

ప్రజాపక్షం /పెగడపల్లి : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్ శనివారం శానిటరీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు మరియు సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలనే ఉద్దేశంతో ఈ కిట్లను అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, వార్డు సభ్యులు నంది మహిపాల్, గర్వందుల శిరీష శేఖర్, ఒరుగల అంజవ్వ కొమురయ్య, భోగ లక్ష్మీ నారాయణ, బొమ్మెన శంకర్, మక్కపెల్లి మల్లేశం, ఏదుమ్మాకుల పద్మ, బొమ్మెన సరోజన పురుషోత్తం, గంగ్ర మంగ శ్రీనివాస్ రెడ్డి, కల్లేపల్లి అంజవ్వ, కామాద్రి అరుణ్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కారోబార్ స్వామి, మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిపరీక్షా కేంద్రం పరిశీలన..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:మండలంలోని ప్రభుత్వపాఠశాలతో పాటుగా అన్ని ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు కలిపి 557 మంది హాజరయ్యారు.శనివారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల కేంద్రాన్ని ఎంఆర్‌వో సుజాత,ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్,ఎస్సైరాహుల్‌రెడ్డి పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.అన్ని సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు.పరీక్షలు రాసే సమయంలో 200మీటర్ల దూరం వరకు ఎలాంటి సౌండ్ బాక్స్‌లు కాని,జిరాక్స్ సెంటర్లు తెరవవద్దని నిషేధాజ్ఞలు పెట్టారు.ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల తల్లిదండ్రులు అధికారులకు సహకరించాలని కోరారు.మొదటి రోజున ఎవ్వరు కూడా గైర్హాజరు కాలేదని మండల విద్యాధికారి గాలిపల్లి కృష్ణహరి ప్రజాపక్షం ప్రతినిధితో మాట్లాడారు.పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

## కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవం వేడుకలుగ్రామ సర్పంచ్ అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు.శ్రీ కోదండ రామాలయంలోబ్రహ్మోత్సవ తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని రామాలయంలో బ్రహ్మోత్సవ కార్యక్రమం లో శాంతి కళ్యాణం హోమం శ్రీనివాస చారి పూజారి పూజలు నిర్వహించారు. అనంతరం అన్న భోజన కార్యక్రమం నిర్వయించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సింగల్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,ఉప సర్పంచ్ రాజ్ కుమార్, మాదసి రమేష్, సారయ్య,మధునయ్య రాజా బాబు,రవి, బుచ్చయ్య,కొమురయ్య, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయానికి రేకులు వితరణ

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలం దావన్ పెల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం ముందు నీడ లేకపోవడం తో పోచమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకునే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న దాతలు మాలవత్ వెంకటేష్, ఎర్ర సుమన్ భూక్య తిరుపతి లు పోచమ్మ దేవాలయం ముందర రేకులు వెయ్యడానికి ముందుకు వచ్చారు.అవసరమైన రేకులను విరాళంగా అందించారు.దావన్ పెల్లి గ్రామస్తులతో పాటు గ్రామ సర్పంచ్ మాలవత్ ప్రసాద్, వార్డు సభ్యులు పలువురు అభినందించారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన దేగాం సర్పంచ్ ..

**ప్రజాపక్షం/బైంసా :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేగాం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను సర్పంచ్ సిరం సుష్మరెడ్డి సన్మానించారు.ఉదయం నుండి గ్రామంలో వారు విధి నిర్వహణ లో చేస్తున్న సేవలు అమోఘం అన్నారు.వారికి ఎల్లవేళలా తనవంతు గా సహాయ సహకారాలు అందిస్తానన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివాజీ, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు అన్న ప్రసాద వితరణ



**ప్రజాపక్షం/మోర్తాడ్:**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత బాల్కొండ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మోర్తాడ్ బిఆర్ఎస్ నాయకులు నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో హనుమాన్ మాలధారణ స్వాములకు, భక్తులకు, అలాగే గ్రామ ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భోగా ఆనంద్, దడివే నవీన్, డాక్టర్ మురళి, ఏనుగు రాజేశ్వర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పేద మైనార్టీలకు అండగా ఉండటానికే రంజాన్ తోఫా..

### ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి




**ప్రజాపక్షం/ఎడపల్లి:**గంగా జమున తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగను ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని కొనియాడారు. పేద మైనార్టీలకు అండగా నిలవడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని హామీనిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరీక్షల పట్ల అందోళన చెందవద్దు

### సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్..



**ప్రజాపక్షం/ముధోల్ :**విద్యార్థులు పరీక్షల పట్ల ఆందోళన చెందవద్దని అష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ సూచించారు.శనివారం మండలంలోని అష్టా గ్రామంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ హార్థిక స్వాగతం పలికారు.పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యంప కలగకుండా ఉండేలా అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం,ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.కష్టపడి చదివిన విషయాలను సమ్మకంతో రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మలుపు అని,ఈ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి తమ తల్లిదండ్రులు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కూడా జాగ్రాత్తగా చూసుకోవాలని,సమయపాలన పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలాన్నరు.విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు,తల్తిదండ్రుల ప్రోత్సహం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పచ్ సురుగు సావిత్ర కోటయ్య,సూపరింతటెండెంట్ గీత,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ చంద్రశేఖర్ చారి,మండల విద్యాశాఖ అధికారి రమణ రెడ్డి,ఇన్విజిలేటర్లు మల్లారెడ్డి,రవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నా కొడుకు నన్ను పోషించడం లేదు



**ప్రజాపక్షం/రాయికల్ :** ఆలూరు గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ సురతాని రాజారెడ్డి 75 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి శనివారం రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జే ఏ సీ కార్యాలయం లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయం జగిత్యాల వారి సర్కులర్ నెంసి 1542/2022 తేదీ 15042023 ను అనుసరించిసబ్ డివిజనల్ ట్రిబ్యునల్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మరియు సబ్ డివిజనల్ అధికారి ఉత్తర్వును ఆయన పెద్ద కొడుకు పాటించడం లేదని తనకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వడం లేదని మరియు నెలవారి మెయింటనెన్స్ డబ్బులు చెల్లించడం లేదని తను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని షుగర్ బీపీ వయోభారంతో అనేక రోగాల పాలవుతున్నానని అన్నారు. అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను మండల స్థాయి అధికారులు తక్షణమే అమలు చేసి నాకు న్యాయం చేయాలని ఆయన మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్నారు.మందులకు కు దాదాపు పదివేల కు పైగా ఖర్చు అవుతుందని దానికి ఆర్థిక సహకారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైన అధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఇటీవల కూడా జిల్లా అధికారులకు మరోసారి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## గ్రామ సిబ్బందికి సన్మానం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులో ఉన్న నర్సరీని స్థానిక సర్పంవ గెంటే అలేఖ్య శ్రీనివాస్ శనివారం సందర్శించారు. నర్సరీలోని మొక్కల పెంపకం, నిర్వహణ తీరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వారోత్సవాల నేపథ్యంలో సమాజ సేవలో ముందుంటున్న మహిళలను సర్పంచ్ గౌరవించుకున్నారు. గ్రామంలోని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి మహిళా సంఘాల సభ్యులు వీరందరినీ శాలువాలతో సన్మానించి, వారి సేవలను కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే గ్రామం దేశం అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రంజిత్, ఉప సర్పంచ్ రవి, ప్రవీణ్, దేవేందర్, శ్రీకాంత్, లక్ష్మి, సుమలత, గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మా సార్‌ని బతికించండి..

### విద్యార్థుల తల్లిదండ్రులు ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యాబుద్ధులు చెప్పే బడిపంతులు క్యాన్సర్ వ్యాధితో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తీవ్ర అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుండగా విద్యార్థులు తల్లిదండ్రులు ఆంజనేయస్వామి ఆలయంలో మా సార్ ను బతికించండి దేవుడా అంటూ ప్రత్యేక పూజలు వేడుకుంటున్న ఈ సంఘటన పలువురిని కంటతడి పెట్టిస్తుంది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కానుగంటి అంజయ్య గత నెలలో గొంతు క్యాన్సర్ తో హైదరాబాదులోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం జాయిన్ కావడం జరిగింది. అప్పులు చేసి మరి 30 లక్షల వరకు ఖర్చు పెట్టుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో వైద్యం అందక నరకయాత్ర అనుభవిస్తున్నటువంటి తమ ఉపాధ్యాయున్ని కాపాడుమని పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు,గ్రామస్తులు గ్రామంలోని అభయాంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించి ప్రభుత్వానికి, స్వచ్ఛంద సంస్థలకు దాతలకు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోళపు సదానందం,గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, పాఠశాల చైర్మన్ నీలం శోభ, గ్రామ కార్యదర్శి రవీందర్, అంగన్వాడీ కార్యకర్త తిరుపతమ్మ,వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహచర ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివలింగానికి ప్రత్యేక వెండి శివ ప్రతిమ అలంకరణ సమర్పణ

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని కాశిబాగ్ ఆలయంలో వెండి శివలింగానికి ప్రత్యేకంగా తయారు చేసిన శివుడు ఆకారంలోని వెండి ప్రతిమను ఘనంగా సమర్పించారు. సుమారు రూ.2.50 లక్షల వ్యయంతో ఈ ప్రతిమను తయారు చేయించగా, గత సంవత్సరం ఆలయ కమిటీ చైర్మన్‌గా ఉన్న యామ రంజిత్ భక్తుల సహకారంతో వచ్చిన మిగులు నిధులతో ఈ ప్రతిమను తయారు చేయించి ఆలయ అర్ధమండల స్వాములకు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు యామ రంజిత్ మాట్లాడుతూ గత హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల ద్వారా వచ్చిన విరాళాలతో అప్పట్లో వెండి కొనుగోలు చేసి ఈ ప్రతిమను తయారు చేయించామని తెలిపారు. ప్రస్తుత వెండి ధరల ప్రకారం ఈ ప్రతిమ విలువ రూ.5 లక్షలకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ స్వాముల ఆధ్వర్యంలో వెండి శివలింగానికి శివ అలంకరణ ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు యామ రంజిత్, ఉపాధ్యక్షుడు రంగు సంపత్, సోమిడి దిలీప్, క్యాషియర్ పాణిగంటి గంగాధర్, లంక సంజీవ్, మధు తదితరులు,హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

## బోరు మోటార్ ప్రారంభించిన కౌన్సిలర్ శిరీష నవీన్

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని బంటుపేట మాల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన నూతన బోరు మోటార్‌ను 14వ వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మాల సంఘ భవనంలో ఉన్న పాత బోరు మోటార్ చెడిపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ నూతన మోటార్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా బంటుపేట మాల సంఘ సభ్యులు, మహిళలు కౌన్సిలర్ దంపతులను సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బిట్లుగు కార్తీక్, కారం నరేష్, గుమ్మడి విక్రమ్, కంబ అశోక్, కంబ నాగరాజు, బొలుమల్ల సుమన్, కారం కిషోర్, బొల్లుమల్ల కిరణ్ రాజేందర్, మహిళా సంఘ సభ్యులు దొంగేరి విజయ, పొట్ట లలిత, కారం రజిని, లక్ష్మి, రాసమొల్ల రాజమణి, బొల్లుమల్ల దివ్య, కారం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన మండల పరిషత్ అధికారి

**ప్రజాపక్షం/మాక్లూర్:**మండలంలోని చిన్నాపూర్ గ్రామంలోని ప్రజా పాలనలో భాగంగా గ్రామంలోని ఏర్పాటు చేసిన నర్సరీని ఎంపీడీఓ బ్రహ్మానందం పరిశీలించారు. మొక్కల ఎదుగుదలను పరిశీలించారు. కొత్తగా పెట్టిన విత్తనాల నుంచి మొలక శాతాన్ని పరిశీలించారు. పలు రకాల సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడాదికే తేలిన రోడ్ల నాణ్యత భాగోతం

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలంలోని చేడ్వాయి గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు ఏడాది గడవక ముందే పగుళ్లు తేలడంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం నిధులతో గత ఏడాది చేపట్టిన ఈ నిర్మాణ పనులు ప్రస్తుతం దయనీయ స్థితికి చేరుకున్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



### కాంట్రాక్టర్ల కాసుల కక్కుర్తి.. అధికారుల పర్యవేక్షణ కరువు

గ్రామంలోని పలు వీధుల్లో వేసిన సీసీ రోడ్లు ఇప్పటికే అక్కడక్కడా పగిలిపోయి చెదిరిపోతున్నాయి. పనులు త్వరగా ముగించాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు నాణ్యతను గాలికి వదిలేశారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. నిర్మాణ సమయంలో సరైన మిశ్రమాన్ని వాడకపోవడం వల్లే పైపెంకు ఊడిపోయి కంకర తేలుతోందని వారు మండిపడుతున్నారు. ప్రజా ధనం పాలుపోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకపోవడం వల్లే ఈ అవకతవకలు జరిగాయని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. అధికారులు సకాలంలో తనిఖీలు చేసి ఉంటే నాణ్యత లోపాలు బయటపడేవని, ప్రస్తుతం రోడ్ల దుస్థితి కారణంగా వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్లకు వరంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### విచారణ జరపాల్సిందే..

ప్రజా ధనం దుర్వినియోగం కావడంపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యత లేని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణలో విఫలమైన బాధ్యులపై వెంటనే విచారణ చేపట్టాలని కోరుతున్నారు. దెబ్బతిన్న రోడ్లకు వెంటనే పునర్నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల పంపిణీ



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ మోర్తాడ్ మండలంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజు మండలంలోని దొన్కల్ గ్రామంలో గల పశువులకు ఉచిత గాలికుంటూ నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ రాజు మాట్లాడుతూ.. పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గాలికుంటు నివారణ టీకాలను పశువులకు తప్పనిసరిగా వేయించాలని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను పశువులకు వేయించి ప్రభుత్వం అందించే ప్రోత్సహాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి, ఉప సర్పంచ్ తీగల భూమారెడ్డి, పాడి రైతులు తాటిపల్లి అనిల్, ప్రతాప్ రెడ్డి, ఆలేటి రాజేశ్వర్, టి.అశోక్ రెడ్డి, టి.గంగాధర్, బి.మధుకర్, వి. ప్రసాద్, పశువైద్య అధికారి డాక్టర్ గౌతమ్ రాజ్, సిబ్బంది తెసీమ్ (పశువైద్య సహాయకుడు), ప్రభాకర్, ప్రభాస్ పాల్గొన్నారు.

## తాత్కాలికంగా మిషన్ భగీరథ కార్మికుల సమ్మె విరమణ



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** బకాయి ఉన్న వేతనాలను ఈ నెల 20వ తేదీలోపు చెల్లించేందుకు ఎల్ అండ్ టి యాజమాన్యం అంగీకరించడంతో గత మూడు రోజులుగా కొనసాగుతున్న మిషన్ భగీరథ కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు చిరంజీవి తెలిపారు. శనివారం ఆసిఫాబాద్‌లోని మిషన్ భగీరథ గ్రిడ్ ఇఇ కార్యాలయంలో అధికారులు, యాజమాన్యం, యూనియన్ నాయకుల మధ్య చర్చలు జరిగాయి. ఈ నెల 20లోపు ఒక నెల జీతం, మార్చి 30 నాటికి పూర్తి వేతనాలు చెల్లిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. మార్చి చివరి నాటికి పెండింగ్ వేతనాలతో పాటు కార్మికులకు బోనస్, 26 వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించని పక్షంలో మార్చి 31 నుంచి మళ్లీ నిరవధిక సమ్మెకు వెళ్తామని వారు హెచ్చరించారు. ఈ చర్చలలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐటియుసి జిల్లా అధ్యక్షులు బాలేశు, ప్రధాన కార్యదర్శి షాకీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంషద్, మిషన్ భగీరథ ఇఇ రాకేష్, డిప్యూటీ ఇఇ ఇర్ఫాన్, ఎల్అండ్ టి ప్రతినిధులు, కార్మికులు శివ, అంజి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అదనపు తరగతిగదుల నిర్మాణానికి విరాళం



**ప్రజాపక్షం/బైంసా :** శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి బైంసా పాఠశాలకు శివశంకర్ బచ్చు వార్ వారి నాన్న జ్ఞాపకార్థం కి.శే.శ్రీ కాశీనాథ్ బచ్చువార్ పేరుమీద అదనపు తరగతిగదుల నిర్మాణం నిమిత్తం ఒక లక్ష రూపాయల చెక్కు ను అందించారు. వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన వేలాది మంది విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగారని కోరారు.ఉత్తమ విలువలు, నడవడి, ప్రవర్తన, విజ్ఞానం, గౌరవం, దేశ సంస్కృతి పట్ల, నైతిక విలువలు, సమాజానికి అందించిన ఈ విద్యాసంస్థ యొక్క ప్రత్యేకలు, మంచి మార్గంలో పయనిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నరానికోరారు.శిశు మందిరాల ల క్ష్యం, విద్యార్థులసర్వాంగీన వికాసం, దేశభక్తి, అనేక సేవా కార్యక్రమాలలో సేవలు అందిస్తున్న స్వంచద ఏకైక విద్యాసంస్థలు అని కోనియాడరు.సమాజ నిర్మిణానికి రాబోయేనవతార నిర్మాణం చేయడానికి విద్యాదానం కంటే మించిది ఏది లేవు అని కొనియాడారు.శిశుమందిరాల అభివృద్ధికి విరాళం అందించడం ఆనందం వ్యక్తం చేశారు.శిశు మందిరానికి యథాశక్తి ప్రయత్నం చేసి ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్,పాఠశాల అధ్యక్షుడు డి.శ్రీధర్ సమితి అధ్యక్షుడు శివకుమార్ బచ్చువార్,సమితి కార్యదర్శి నూకల సురేష్,కార్యదర్శి పేందపు కాశీనాథ్, సహకార్యదర్శి తోతట రాము కోశాధికారి ముత్యపు వార్ రాజ్ గంగాధర్, గుజ్జులవార్ లక్ష్మ ణ్ సభ్యులు రావుల పోశెట్టి పేరుగు నవీన్ ప్రధాన ఆచార్యులు శ్రీరాముల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

### ఎంపి. జి.నాగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో ఎంపీ గోడం నగేష్,బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ తో కలిసి నూతనంగా మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ భూమిపూజ శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా డిమాండ్ ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని దీనివలన రైతులకు అక్కడి ప్రాంత ప్రజలకు విద్యుత్ అంతరాయం కొరత తీరుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. సబ్ స్టేషన్ నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలు తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ సహకార సంఘం ప్రశాంత్‌రాజేశ్వర్, స్థానిక సర్పంచులు ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల్కొండ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం రోజు మాజీ మంత్రి బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శాసన సభ్యులు ప్రశాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక హనుమాన్ భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మోర్తాడ్ సర్పంచ్ ఆనంద్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. తదనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏలియా, మోర్తాడ్ పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ అశోక్ రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, పాపాయి పవన్, పర్స దేవన్న, దేడివే నవీన్, నవీన్ మహిపాల్, సందీప్, యూసుఫ్, రాజేశ్వర్, అశోక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో గ్యాస్ సిలిండర్ల కొరతపై 'ఆప్' ఆగ్రహం




### విద్యార్థుల ఆకలి తీర్చలేని ప్రభుత్వం ఎందుకు..?

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్‌ని ప్రభుత్వ హాస్టళ్లలో గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా విద్యార్థులు ఆకలితో అలమటించడంపై ఆమ్ ఆద్మీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాల్సింది పోయి, గ్యాస్ లేక తిండి కోసం ఇబ్బందులు పడటం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. విద్యార్థుల సంక్షేమ నిధులు ఏమవుతున్నాయని, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సయ్యద్ హైదర్ హెచ్చరించారు.

## హైదరాబాద్ బస్సు సర్వీసు ప్రారంభం

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ నుంచి హైదరాబాద్‌కు కొత్త బస్సు సర్వీస్‌ను శనివారం గ్రామ సర్పంచ్ సిలిండర్‌లింగం ప్రారంభించారు. బస్సు ప్రారంభం కావడంతో వ్యాపార వర్గాల వారు, విద్యార్తులు, రోగులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో గ్రామ సర్పంచ్ జిల్లా ఆర్‌టిసి అదికారులను కలిసి బస్సు గురించి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమానికి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### దేగాం గ్రామ సర్పంచ్ సిరం సుష్మరెడి

**ప్రజాపక్షం/బైంసా :** ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సహకారంతో దవల వారిగా గ్రామాన్ని అభివృద్ధి చేయనున్నట్లు దేగాం గ్రామ సర్పంచ్ సిరం సుష్మరెడ్డి అన్నారు.శనివారం దేగాం గ్రామంలో 14 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు..గ్రామ పంచాయతీ నిదులే గాకుండా ఉపాధి హామీ నిధులు 22 లక్షలతో మహిళ సమైక్య భవనం,షెడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.దశల వారిగా గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడుతానని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివాజీ, వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సిలెండర్ల కొరత లేదు..మామడ తహసీల్దార్




**ప్రజాపక్షం/మామడ :** సోషల్ మీడియాలో గ్యాస్ సిలిండర్ల కొరత గురించి వస్తున్న వార్తలు ఎవరు నమ్మవద్దని మామడ తహశీల్దార్ శ్రీనివాస్ రావు, ఎస్ఐ అశోక్ అన్నారు.మండల కేంద్రంలోని హెచ్పీ గ్యాస్ ఏజేన్సీని పరిశీలించారు.కనెక్షన్ దారులు సంబంధిత పోర్టల్లో అడ్వాన్స్ బుక్ చేసుకొని మీకు అందుబాటులో గల డిస్టిబ్యూటర్ వద్ద తీసుకోవాలని సూచించారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**ప్రజాపక్షం/నందిపేట్:** శనివారం నుంచి జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు ప్రశా ంతంగా ముగిశాయి. ఈ పరీక్షలలో 635, డొంకేశ్వర్ మండలంలో 252 విద్యార్థులు పరీక్షలు రాశారు. ప్రశాంతంగా ముగిశాయని ఎంఇవో గంగాదర్ తెలిపారు.

## రాజుర నుండి.. కొండగట్టుకు పాదయాత్ర



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని హనుమాన్ స్వాములు కొండగట్టు వరకు పాదయాత్ర భక్తిశ్రద్ధలతో హనుమాన్ నామస్మరణతో గురుస్వాములు, కిష్టాపూర్ తీగల నర్సాగౌడ్, గురుస్వామి జిల్కరి నవీన్,లొలం చిన్నయ్య, గురుస్వాముల ఆధ్వర్యంలో లాలుప్రశాంత్ శ్రీకాంత్, విశ్వతేజ, గంగాథర్,మహేందర్లు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయత్ర సుమారు 130 కిలోమీటర్లు ఉంటుంది సోమవారం వరకు చేరుకుంటామని స్వాములు తెలిపారు.

## గ్రామ సిబ్బందికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులో ఉన్న నర్సరీని స్థానిక సర్పంచ గెంటే అలేఖ్య శ్రీనివాస్ శనివారం సందర్శించారు. నర్సరీలోని మొక్కల పెంపకం, నిర్వహణ తీరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వారోత్సవాల నేపథ్యంలో సమాజ సేవలో ముందుంటున్న మహిళలను సర్పంచ్ గౌరవించుకున్నారు. గ్రామంలోని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి మహిళా సంఘాల సభ్యులు వీరందరినీ శాలువాలతో సన్మానించి, వారి సేవలను కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే గ్రామం దేశం అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రంజిత్, ఉప సర్పంచ్ రవి, ప్రవీణ్, దేవేందర్, శ్రీకాంత్, లక్ష్మి, సుమలత, గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పోచారం సెక్రెటరీకి సన్మానం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ బదిలీ పైన వారి సొంత జిల్లాకి వెళ్లడంతో పోచారం గ్రామ పంచాయతీ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారికి సన్మానం చేసి వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటీ , గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు

## ఘనంగా శిశు మందిర్ వార్షికోత్సవం



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాల వార్షికోత్సవాలు మంచి వేదికగా నిలుస్తాయని ఎంఇఒ వాసాల ప్రభాకర్ తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణ ద్వారకానగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల 53వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ వాసాల ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ షహీన్ సుల్తానా, వార్డు కౌన్సిలర్ గజ్జల లావణ్య ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, నాటికలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాల విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హితైషులు, పోషకులు, పూర్వ విద్యార్థులు, పూర్వ పోషకులు, సమాజ బాంధవులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ట



**ప్రజా పక్షం / జన్నారం :** జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. గత మూడు రోజులుగా వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక పూజలు, హోమాలు నేటితో ముగిశాయి. ఇటిక్యాల గ్రామానికి చెందిన వేద పండితులు గొల్లపల్లి శ్రీధరాచార్యులు, గొల్లపల్లి రామనందాచార్యులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ వేడుకకు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తి భావం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని, ఆలయాల నిర్మాణంలో భాగస్వాములు కావడం అదృష్టమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి భూమిని అందజేసిన వారితో పాటు ఆర్థిక సహాయం చేసిన దాతలను రితేష్ రాథోడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. భక్తుల రాకతో రేండ్లగూడలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బెడద గోపాల్, జిల్లా నాయకులు శంకరయ్య, పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి, ఎస్‌టి మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీరా బద్రి నాయక్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పవన్ యాదవ్ పాల్గొన్నారు.

## మంచిర్యాలలో సజావుగా పదో తరగతి పరీక్షలు

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య



**ప్రజా పక్షం / నస్పూర్ :** మంచిర్యాల జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు సజావుగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తెలిపారు. శనివారం జరిగిన ప్రథమ భాష పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 48 కేంద్రాలలో మొత్తం 9,689 మంది విద్యార్థులకు గాను 9,660 మంది హాజరైనట్లు వెల్లడించారు. రెగ్యులర్ విభాగంలో 9,682 మందికి 9,655 మంది (99.72 శాతం) హాజరు కాగా, 27 మంది గైర్హాజరయ్యారు. గతంలో తప్పిన విద్యార్థులు ఏడుగురికి ఐదుగురు హాజరయ్యారు. మొత్తంగా 29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు అన్ని కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు డిఇఒ తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల పట్టణంలోని ఆర్ బి హెచ్ వి పాఠశాల కేంద్రాన్ని సందర్శించగా, జిల్లా అదనపు కలెక్టర్ నస్పూర్ మండలంలోని రెండు కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్వయంగా ఆరు కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 20 కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేపట్టాయి. మొదటి రోజు పరీక్షలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా పూర్తయ్యాయని విద్యాశాఖ అధికారి వివరించారు.

## రైతు భరోసా నిధులను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/బోథ్ :** బిఆర్ఎస్ నాయకులు బోథ్ మండల కేంద్రంలో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన రైతుబంధు త్వరలో విడుదల చేయాలి అని లేనియెడల తీవ్ర అందోళన కార్యక్రమాలు చేపడతామన్ని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారు.చేతకాకపోతే హామీలు ఎందుకు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.రైతు భరోసా నిధులు రాక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు,మాజీ గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్ మజీ ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్,బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ వార్డుకు ప్రజల సహకారం అవసరం: కౌన్సిలర్ కృష్ణవేణి

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్యంపై కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డితో కలిసి ఆమె వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపు పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెత్తను మున్సిపల్ చెత్త బండిలోనే వేయాలని కౌన్సిలర్ ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరింత సులభంగా జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పి, బస్తీవాసులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మొదటి రోజు టెన్త్ పరీక్ష ప్రశాంతం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా కొనసాగాయి. మొదటిరోజు జరిగిన తెలుగు పరీక్షలో ఎడపల్లి మండల కేంద్రంలో ఉన్న తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 162మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 162 పరీక్షలకు హాజరు కాగా, జాన్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 154 మంది కి గాను,153 మంది విద్యార్థులు పరీక్షలకు హాజయ్యారు. అదేవిధంగా ఎడపల్లి ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 160మంది విద్యార్థులకు గాను 160మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి శివలింగ్ గాళప్ప తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బిఎన్ఎస్163 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.

## ‘ప్రజాపాలన’లో భాగంగా పారిశుద్ధ్య పనులు




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా హిందూ స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు పట్టణంలోని 13వ వార్డ్ రవి నగర్ శాస్త్రి నగర్, శ్రీనగర్ కాలనీ పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.శనివారం చేపట్టినపనులు మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, కౌన్సిలర్ ధర్మాజీ రమ్య ఈశ్వర్, వార్డు ఇంచార్జ్ సంధ్య స్వయంగా పర్యవేక్షించి, మున్సిపల్ సిబ్బందితో కలసి వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ,వార్డు ప్రజల ఆరోగ్యమే తమ మొదటి ప్రాధాన్యత అని, వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనులతో పాటు వార్డులో నెలకొన్న ఇతర ప్రధాన సమస్యలైన మంచినీటి సరఫరా(వాటర్ సప్లై) లో అంతరాయం,వీధి దీపాలు నిర్వహణపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు.వార్డులో ఎక్కడైనా వీధి దీపాలు వెలగకపోయినా,నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నా తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరారు.ప్రగతి ప్రణాళిక కార్యచరణ భాగంగా ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో రాజీ పడేది లేదని,ప్రతి సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటి సందర్శన



**ప్రజాపక్షం/నిర్మల్ :** బాసర ఐఐఐటిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ,వర్సిటీలో జరుగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అడ్మిషన్ల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందో లేదో అధికారులను అడిగారు.విద్యార్థుల రక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.మహిళా విద్యార్థుల కొరకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.సిబ్బందిని నియమించుకునే ప్రక్రియలో తప్పనిసరిగా రిజర్వేషన్ పద్ధతిని పాటించాలని ఆదేశించారు. వివిధ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ, వారికి అందిస్తున్న వసతులు, వారికి ఉన్న సమస్యలు,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు అధికారులు, చైర్మన్, సభ్యులను సన్మానించారు, జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి, వైస్ ఛాన్సలర్ గోవర్ధన్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.